# నీలి

## యస్. జయశ్రీ నాగేంద్ర

'పోస్ట్!' కేకతో పాటే ఓ ఇన్లాండ్ కవర్ లోపల పడింది.

'ఫ్రమ్: నీలి' అని ఉండటం చూసి ఉత్సాహంగా చించాను.

అమ్మగారికి.

నీలి నమస్కరించి వ్రాయునది. నేనిక్కడ జాబ్‌లో సెటిలయిపోయాను. అమ్మా, నాన్న, తమ్ముళ్ళు నా దగ్గరకొచ్చేశారు. తమ్ముళ్ళిద్దరూ ఇక్కడే ఐ.టి.ఐలో చేరారు. అమ్మ నాన్న ప్రతిరోజూ మిమ్మల్ని తల్చుకోనిదే ముద్దకూడా ముట్టరు.

మీరెలా ఉన్నారమ్మా! పాప, బాబు బాగున్నారా? అయ్యగారికి నమస్కారములు. మిమ్మల్నిందర్నీ చూడాల నుండి. శలవు దొరకగానే వస్తాను.

మీ
'నీలి'.

నవ్వొచ్చింది. గ్రాడ్యుయేట్ అయి, మంచి ఉద్యోగస్థురాలైంది. ఇంకా అమ్మగారు, అయ్యగారు అని రాయడమేమిటో... పిచ్చిపిల్ల! అన్నట్లు... నీలి ఎవరో, ఏమిటో మీకు తెలియదు కదూ!

నీలి సంగతి తెలియాలంటే మనం గతంలోకి... పదహారు సంవత్సరాల వెనక్కి వెళ్ళాల్సిందే!

* * *

"ఎస్సీ! పనిపిల్ల కావాలి... పనిపిల్ల కావాలి అని ఒకటే గొడవ పెడ్తున్నావ్‌గా! సాయంత్రం వస్తుంది పిల్ల, చూసి మాట్లాడుకో" చెప్పింది అమ్మ. నిజంగానా అమ్మా!

అబ్బ! నిజం చెప్పద్దూ... గుండెలమీద నుండి పెద్ద బరువు తొలగిపోయినట్లు ఎంతో రిలీఫ్ కల్గింది నాకు, అమ్మ మాటలకి.

నా సమస్య ఇంత త్వరగా పరిష్కారమౌతుందనుకోలేదు.

**ఆయన వైపు బాధ్యతలు, ఇప్పుడే కళ్ళు తెరిచిన మా పిల్లలు, వాళ్ళ భవిష్యత్... ఉద్యోగం మానేస్తే ఎలా? అదుగో... సరిగా అప్పుడే మొదలైంది పని పిల్ల వేట. తీరా వెతికేప్పుడుగానీ తెలీలేదు. పనిపిల్ల దొరకడంలోని కష్టం.**

ఔను మరి... పనిపిల్ల దొరకడం ఎంత కష్టంగా ఉంది?

నాకు ఇద్దరు పిల్లలు. పాప, బాబు.

మా వారికి, నాకూ ఇద్దరికీ ఉద్యోగాలే.

చదువు అయీ అవగానే పెద్ద కష్టపడకుండానే మంచి ఉద్యోగం దొరికినందుకు ఎంతో సంతోషపడిపోయాను.

మంచి ఉద్యోగం ఉండటంతో పెళ్ళి కూడా ఈజీగానే అయింది. కట్నంలో కన్సెషన్‌తో.

తర్వాత పాప పుట్టింది.

అప్పుడు మొదలైంది అసలు సమస్య. ఉద్యోగానికి, మాతృత్వానికి మధ్య సంఘర్షణ.

పాప పుట్టాక ఆర్నెల్లు వచ్చేవరకూ అమ్మ వచ్చి నాతో ఉంది.

ఆ తర్వాత... నేను ఇక్కడ కూర్చుంటే ఊళ్ళో ఉన్న నాన్నగారికి కష్టం. పైగా పొలాలు... పన్లు... నేవెళ్ళిపోతానని మొదలెట్టింది.

ఆవిడ చెప్పేది నిజమే!

'మరి... పాప ఎలా అమ్మా?' అడిగాను.

'ఈ ఉద్యోగపు హైరానాలో పాపని సరిగా చూసుకోలేవు. నేను తీసుకెళ్తానని' తీసికెళ్ళిపోయింది.

శలవు దొరికినప్పుడల్లా ఇద్దరం వెళ్ళి చూసొచ్చేవాళ్ళం.

పాపని నా దగ్గరుంచుకోలేదన్న బాధ నాకు తప్ప అది పోయిగానే పెరుగుతోంది అమ్మమ్మ దగ్గర.

మూడేళ్ళు గడిచి పోయాయ్. ఇప్పుడు మళ్ళీ నాకో మూణ్ణెల్ల బాబు.

వాణ్ణి కూడా తన దగ్గరొదిలేసి వెళ్ళమంటోంది అమ్మ.

కాని నాకే మనసొప్పట్లేదు. ఆవిడ ఆరోగ్యం, నాన్నగారి ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఇద్దరు పిల్లల్ని చూడటం మాటలు కాదు.

పైగా పాపకి మూడేళ్ళొచ్చాయి. స్కూల్లో వెయ్యాలి.

ఈ పల్లెటూర్లో ఉంచడం కంటే సిటీకి తీసుకెళ్ళి అక్కడ స్కూల్లో వెయ్యాలని నా ఉద్దేశ్యం.

కాని ఓ పక్క ఉద్యోగానికెడుతూ, ఇద్దరు పిల్లల్ని ఎలా చూసుకోవడం?

ఇద్దరం ఆఫీసులకెళ్ళిపోతే పిల్లల్ని చూసేదెవరు?

సిటీకి ఔట్ స్కర్ట్స్‌లో ఉండే మా ఇంటి దగ్గర్లోగాని ఆఫీసులోగాని క్రెచ్ ఫెసిలిటీ లేదు.

ఏం చెయ్యాలి?

పోనీ ఉద్యోగం మానేద్దామా అన్పించిందో క్షణం...

రెండు వందల రూపాయల ఉద్యోగానికే వాళ్ళ కాళ్ళూ, వీళ్ళ కాళ్ళూ పట్టుకోవాల్సిన ఈ రోజుల్లో చూస్తూ చూస్తూ... నెలకి మూడువేల రూపాయలొచ్చే గవర్నమెంట్ ఉద్యోగం ఎలా మానుకోవడం?

పెరిగే ధరలు, ఆయన వైపు బాధ్యతలు, ఇప్పుడే కళ్ళు తెరిచిన మా పిల్లలు, వాళ్ళ భవిష్యత్... ఉద్యోగం మానేస్తే ఎలా?

అదుగో... సరిగా అప్పుడే మొదలైంది పని పిల్ల వేట.

తీరా వెతికేప్పుడుగానీ తెలీలేదు పనిపిల్ల దొరకడం లోని కష్టం.

బాగా పన్చేసే పిల్లై ఉండాలి.

ఇల్లు జాగ్రత్తగా చూసుకోవాలి. దొంగతనంలాంటి అలవాట్లు ఉండకూడదు.

పిల్లల్ని, ఇంటి మొత్తాన్ని అప్పగించి బైటికి వెళ్ళాలయ్యె మరి.

ఇన్ని లక్షణాలున్న పనిపిల్ల దొరకడం ఎంత కష్టం? దొరికిందంటే అదృష్టమే!

నవ్వొచ్చింది నాకు.

మంచి చదువు రావడం అదృష్టం.

మంచి ఉద్యోగం దొరకడం అదృష్టం.

చివరికి... మంచి పనిపిల్ల దొరకడం కూడా అదృష్టమేనా?

'ఎస్సీ! కాఫీ తీసుకో!' అమ్మ పిలుపుకి నా ఆలోచనలకి బ్రేక్ పడింది.

'అమ్మా! ఆ పిల్లకి నాతో హైదరాబాద్ రావాలని, అక్కడే ఉండాలని చెప్పావా? అంతదూరం పంపించడానికి వాళ్ళు ఒప్పుకుంటారంటావా!" అపనమ్మకంగా అడిగాను.

"అన్నీ చెప్పాను. అయినా సాయంత్రం ఆ పిల్లా తల్లీ వస్తారుగా! నువ్వే మాట్లాడుకో!!!"

* * *

సాయంత్రం ఆరవుతుండగా వచ్చారు ఆ పిల్లా, తల్లీ.

"ఈగోవమ్మా! ఈ పిల్లే" అంటూ ముందుకు తోసింది తల్లి.

మోకాలిదాకా ఉన్న వెల్సిపోయిన సిల్క్ లంగా, జాకెట్...

రాగి రంగులో పీచులు పీచులుగా ఉన్న జుట్టుతో పీలకజడ... తొమ్మిదేళ్ళుంటాయేమో!

"నీ పేరేంటి?" అడిగాను.

"నీలి" అంది, కళ్ళు పెద్దవి చేస్కుని నన్ను, నా ఒళ్ళో ఉన్న బాబుని మార్చి మార్చి చూస్తూ.

"మరీ చిన్న పిల్ల... ఈ పిల్లేం పన్చేస్తుందమ్మా! ఈ పిల్ల నాకు చెయ్యడం అటుంచి నేనే దానికి చెయ్యాలి" విసుగ్గా అన్నాను నేను.

"నీ మొహం! నీకేం తెల్సు? అది చేసే పని నువ్వూ, నేను కూడా చెయ్యలేం" అంది అమ్మ!

''ఆ! ఔ.. దొర్సాని! బాగా పనిచేస్తాది... ఏదో తిండికి కట్టమై అంపడంగాని, అది లేపోతే నాకో సణం గూడా గడవత్తల్లీ! దీని తర్వాతిద్దరు పిల్లలు... వీళ్ళయ్య సంపాదనేమీ లేదు...'' కళ్ళ నీళ్లెట్టుకుంది తల్లి.

చాలా బాధేసింది నాకు. నిజమే! పరాయి వాళ్ళతోపాటు అంతదూరం చిన్నపిల్లని అందునా ఆడపిల్లని, నమ్మి పంపించాలంటే ఎవరికైనా బాధే... తర్వాత సంప్రదింపులన్నీ చకచకా అయిపోయాయి.

''బిడ్డని బాగ మూస్కో తల్లీ... నీకు గండవెట్తా'' అంటూ పదిసార్లు చెప్పింది. దాని తల్లి మనసు బాధ నా తల్లి మనసుకు బాగానే అర్థమైంది. నువ్వేం దిగులు పడకని అభయమిచ్చాను.

ఆ తర్వాత నాల్గురోజులకే హైదరాబాద్ వచ్చేశాం నీలితో సహా. నేనెలాగూ ఇంకో రెణ్ణెల్లు శలవు పెట్టాను. ఈ రెండు నెలల్లో నీలికి కూడా ఇంటిపనీ, పిల్లల్ని మాసుకోవడం నేర్పించవచ్చు అనుకున్నా.

హైదరాబాద్ వచ్చీ రాగానే ముందు రెండు జతల బట్టలు కుట్టించాను నీలికి.

ఉదయం సాయంత్రం స్నానం చేసి శుభ్రంగా ఉండాలని చెప్పాను.

పదిరోజులయ్యేసరికి నాకు అర్థమైపోయింది అమ్మ చెప్పిన మాట అబద్ధం కాదని.

నీలి చేసే పని చూసి నాకు మహా ఆశ్చర్యమేసింది.

ఏ పనైనా సరే తేలిగ్గా నీట్‌గా చేసేది.

తెలీకపోతే ఒక్కసారి చెప్తేచాలు... అల్లుకుపోయేది.

పిల్లలకి కూడా బాగా దగ్గరైంది నీలి.

రెండు నెలలయ్యేసరికి నాకు నీలిమీద మంచి కాన్ఫిడెన్స్ ఏర్పడింది.

'బంగారం లాంటి పిల్ల' అనుకోకుండా ఉండలేకపోయాను.

నిశ్చింతగా పిల్లలిద్దర్నీ నీలి దగ్గరొదిలేసి ఆఫీసులో జాయినైపోయాను.

ఆ తర్వాత కొద్ది రోజులకే పాపని కూడా స్కూల్లో వేశాము.

పాప పుస్తకాలు నీలి కూడా ఉత్సాహంగా చూడ్డం గమనించి మావారు నీలిక్కూడా పలకాబలపం కొనిచ్చి, అప్పుడప్పుడూ మా పాపతో బాటు చెప్తుండేవారు.

రోజులు త్వరత్వరగా గడిచిపోతున్నాయ్.

నీలి నాదగ్గర కొచ్చి రెండేళ్ళపైనే అయింది.

* * *

ఒకో మనిషి జీవితంలో కొన్ని రోజులు అతిముఖ్యమైన రోజులుగా జీవితాంతం గుర్తుండిపోతాయ్!


ఆయా రోజుల్లో జరిగిన ముఖ్యమైన సంఘటనలవల్లనో... తీసుకున్న ముఖ్య నిర్ణయాలవల్లనో...

అసలు ఒకోరోజులోని ఒక నిమిషంలోనే, క్షణంలో తీసుకునే మామూలు నిర్ణయాలు కూడా ఒకోసారి మనిషి జీవిత గతినే మార్చేస్తాయి. మంచిగా గాని... చెడుగా కాని..!

ఆరోజు...

ఉదయం ఎనిమిది గంటల సమయం. గృహిణులకది పీక్ టైమ్.

పిల్లల్ని స్కూల్‌కి తయారు చేస్తున్నా.



అప్పుడే పాలు కలిపి తీసుకొచ్చి పక్కన నిలబడింది నీలి.

ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న మా పాపకి అన్నీ సందేహాలే!

మమ్మీ! అదేంటి... ఇదేంటి, అదెట్లా, ఇదెట్లా... అంటూ నా బుర్రని తినేస్తూంటుంది.

స్కూల్ డ్రెస్ తొడుగుతున్న వన్ను, "మమ్మీ" పిల్చింది.

మళ్ళీ ఏం సందేహమొచ్చిందో అనుకుంటూ ఊ అన్నా.

"మమ్మీ! మరి ఏలి మాలాగా స్కూల్ కెందుకు వెళ్ళదు మమ్మీ! ఎప్పుడూ ఇంట్లోనే పని చేస్తూ ఉంటుంది. స్కూలంటే భయమా? టీచర్ కొడ్తార నాకి?

"అదేం కాదమ్మా! ఏలివాళ్ళ మమ్మీ డాడీ దగ్గర డబ్బులు లేవ్‌గా, అందుకని ఏలి స్కూల్ కెళ్ళకుండా మనింట్లో పని చేస్తోంది" చెప్పాను వివరంగా.

మరైతే మమ్మీ! నీ దగ్గర డాడీ దగ్గర డబ్బులు లేకపోతే నేను కూడా స్కూల్ కెళ్ళకుండా రోజంతా ఎవరింట్లోనన్నా పని చెయ్యాలా?" అడిగింది భయం భయంగా.

ఛెళ్ళున కొట్టినట్లయింది నాకు.

ఛ... ఏమిటీ ఈ పసి మనసులో ఇలాంటి ఆలోచనలు.

మనసంతా చెప్పలేని బాధ... ఒక విధమైన సెంటిమెంటల్ ఫీలింగ్!

"వెంటనే సర్దుకుని, అబ్బ! ఏంటమ్మా నీ ప్రశ్నలు నువ్వూనూ... పద పాలుతాగి త్వరగా తెములు" చిరాకు పడ్డాను.

ఏ ముహూర్తాన జరిగిందోగాని ఆ సంఘటన... దాని తాలూకు ఆలోచనలు మాత్రం నన్ను వదల్లేదు. ఇంట్లో ఉన్నా... ఆఫీసులో ఉన్నా... ఒక విధంగా నాలో ఆత్మవిమర్శ మొదలైంది.

ఏలి భవిష్యత్‌ని పాడు చేస్తున్నానా?

నా చిన్నారులకోసం, నా ఉద్యోగం కోసం, మరో చిన్నారికి భవిష్యత్ లేకుండా చేస్తున్నానా?

నిజానికి మా అవసరం కంటే ఏలి అవసరమే మాకు ఎక్కువగా ఉంది. ఓ విధంగా చెప్పాలంటే మేమంతా ఏలిమీద ఆధారపడ్డాం.

ఏలి పని మానేసి వెళ్ళిపోతే... దిక్కు తోచక నడిరోడ్డుమీద నిలబడ్డ బాటసారి పరిస్థితేర్పడుతుంది నాకు.

జాబ్‌కి లీవ్ పెట్టడం... ఏలి లాంటి ఇంకో పనిపిల్ల దొరకడం... అంత తేలిగ్గా అయేవి కావు.

మాకోసం ఇంత చేస్తున్న ఆ చిన్నారికి నేనేమీ చెయలేనా?

...

...

వారం రోజుల అంతర్మథనం తర్వాత, నా మనసులో ఓ ఆలోచన రూపుదిద్దుకుంది.

వెంటనే మా వారికి చెప్పాను.

"ఫర్వలేదే! నీక్కూడా అభ్యుదయ భావాలున్నాయే' నవ్వుతూ అన్నారు.

"ఆహా! నా భావాలను మీరేం వెక్కిరించక్కర్లేదు. తమరి అభిప్రాయం చెప్పండి" చురుగ్గా అన్నాను.

"నీ ఇష్టం నమా! కాని ఆలోచనలో ఉన్నంత అభ్యుదయం ఆచరణలో ఉండదు. తర్వాత ప్రాబ్లమ్స్ వస్తాయేమో! తట్టుకోగలను అంటే ప్రొసీడ్" అన్నారు.

"ఫర్వాలేదండీ! బాబుని కూడా ప్రీ నర్సరీలో వేశాం కదా! ముగ్గురూ కల్సి వెళ్ళి కల్సొస్తారు. ఇక ఖర్చు అంటారా... తప్పదు! కాస్త భారం పడ్తుంది"

నీ ఇష్టం మరి...

ఆ మర్నాడు ఏలి నడిగాను.

ఏలీ! స్కూల్‌కి పంపిస్తే చదువుకుంటావా?

దాని కళ్ళల్లో బోల్డంత ఆశ్చర్యం... నిజమా... కాదా... అనే సందిగ్ధం.

ఓ క్షణం ఆలస్యం చేస్తే నిర్ణయం మారిపోతుందే మో అన్నట్లు "వెళ్తానమ్మా! స్కూల్‌నుండి రాగానే పని కూడా చేస్తాను" గబగబా చెప్పింది.

తర్వాత ఏర్పాట్లన్నీ వెంట వెంటనే జరిగిపోయాయ్.

మా పిల్లల స్కూల్ పక్కనే ఉన్న ప్రైవేట్ స్కూల్లో ఏలికి అడ్మిషన్ దొరకడం... వెంటనే ఏలిని జాయిన్ చెయ్యడం...

అంతే...

ఆ సరస్వతీదేవి కటాక్షమో... చదువుకోవాలన్న తపనతో ఏలి చేసిన కృషి ఫలితమో... అంచెలంచెలుగా ఎదిగి ఫస్ట్‌క్లాస్ డిగ్రీ హోల్డరైంది ఏలి. మెరిట్‌తోపాటు రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉండటంతో ఉద్యోగం కూడా వెంటనే దొరికింది.



సిగ్గు

బిచ్చగాడిని కసురుకున్నాడు గోవిందం.

"ఇలా అడుక్కు తినడానికి నీకు సిగ్గులేదూ..."

"నేను అడుక్కుని తినను బాబూ ... త్రాగుతాను" చెప్పాడు బిచ్చగాడు నెమ్మదిగా.

*

చేయకు

"నీ ప్రేమకోసం నేనేమైనా చేస్తాను లక్ష్మీ...!" తన్మయంగా అన్నాడు మోహన్.

"మన పెళ్ళి అయ్యేవరకు మాత్రం నన్నేమీ చేయకు మోహన్!" అంది లక్ష్మి గడుసుగా.

—మహర్షి (కొత్తగూడెం)

ఉద్యోగానికి వెళ్ళబోయే ముందు 'ఆశీర్వదించడమ్మా' అంటూ వచ్చిన ఏలిని చూసి, నా మనసులో అనిర్వచనీయమైన ఆనందం...

చెప్పలేని ఆత్మీయతా భావం...

ఊహించని తృప్తి...

చప్పున మా నాన్నగారెప్పుడూ అనేమాటలు గుర్తొచ్చాయి... "చదువు, సంస్కారంతో ఎదిగిన మనిషి మరో పదిమంది ఎదగడానికి తోడ్పడాలిగాని... తను, తన జీవితం అన్న పరిధిలో ఇరుక్కుపోయి స్వార్థపరుడవకూడదు" అని.

"బెస్టాఫ్ లక్ ఏలి! బెస్టాఫ్ లక్.." ఆశీర్వదించాను మనస్ఫూర్తిగా! *



సేమ్... సేమ్

కొందరికి కొన్ని నమ్మకాలుంటాయి. కొన్ని కొందరికి ఎప్పుడూ కలిసొస్తుంటాయి. ఒకేలా చెయ్యడంవల్ల మంచి జరుగుతుంటుంది కూడా. అనూ అగర్వాల్ విషయంలో అది నిజం కావచ్చు. అందుకే—

అనూ... ఎప్పుడు... ఎక్కడ... ఏ ఫంక్షన్‌కి వెళ్ళినా, పార్టీకి వెళ్ళినా... ప్రీమియర్ షోకి వెళ్ళినా... ఆఖరికి ముహూర్తానికి వెళ్ళినా ఎప్పుడూ ఒకే చీర... ఒకే బ్లౌజ్ వేసుకు వస్తూంటుంది. ఏడాది నుంచీ... ఇదే పద్ధతి.

కనీసం నెక్స్ట్ ఇయర్ అయినా మరో వెరైటీ మారుస్తుందేమో చూడాలి.

—వి. శ్రీనివాస్

